# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 147 గురువారం 12-03-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# మన తెలంగాణలో... మూడో విద్యుత్ డిస్కం ఏర్పాటు..

తెలంగాణలో మరో డిస్కంను సర్కార్ ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించి అధికారిక ఉత్తర్వులను విడుదల చేసింది. ఇప్పటికే టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ ఉండగా.. తాజాగా టీజీఆర్‌పీడీసీఎల్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ టీజీఎన్‌పీడీసీఎల్ ఛైర్మన్, ఎండీగా ముషారఫ్ అలీ ఫరూఖీని నియమించింది. దాని కార్యకలాపాల పర్యవేక్షణకు మరో నలుగురు డైరెక్టర్లను కేటాయించింది. తెలంగాణలో మూడో డిస్కమ్ ఏర్పాటు చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఆర్‌పీడీసీఎల్)ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తాజాగా జీవో విడుదల చేసింది. ఇప్పటికే ఉన్న తెలంగాణ సదరన్, నార్తర్న్ డిస్కమ్‌లతో పాటు ఈ కొత్త టీజీఆర్‌పీడీసీఎల్ డిస్కమ్ కూడా సేవలు అందించనుంది. అయితే ఈ మూడో కొత్త డిస్కమ్ రాష్ట్రంలోని వ్యవసాయం, ఎత్తిపోతల పథకాల ప్రాజెక్టులు, మిషన్ భగీరథ సహా మిగిలిన వాటి విద్యుత్ అవసరాలను తీర్చనుంది. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 2 విద్యుత్ పంపిణీ సంస్థలకు అదనంగా మూడో డిస్కంను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఏర్పడిన ఈ డిస్కం బాధ్యతలను సీనియర్ ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ ఫరూఖీకి అప్పగించింది. ఈ నేపథ్యంలోనే టీజీఆర్‌పీడీసీఎల్ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫరూఖీని నియమించింది. ఇక టీజీఆర్‌పీడీసీఎల్ కార్యకలాపాల పర్యవేక్షణకు ఛైర్మన్‌తోపాటు మరో నలుగురు డైరెక్టర్లను కూడా నియమించారు. ఈ కొత్త డిస్కం టీజీఆర్‌పీడీసీఎల్ కేవలం సాధారణ విద్యుత్ పంపిణీ చేయడం మాత్రమే కాకుండా.. వ్యవసాయం, ప్రజా అవసరాలకు సంబంధించిన విద్యుత్ సరఫరాను పర్యవేక్షించనుంది. రాష్ట్రంలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మెయింటెనెన్స్, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయనుంది. రైతులకు కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయనుంది. తెలంగాణలోని భారీ, మధ్యతరహా ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఈ టీజీఆర్‌పీడీసీఎల్ విద్యుత్ సరఫరా చేయనుంది. మిషన్ భగీరథ, మున్సిపల్ వాటర్ సప్లై పథకం, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లను పర్యవేక్షించనుంది. వ్యవసాయం, భారీ నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన విద్యుత్ సరఫరాను.. సాధారణ విద్యుత్ వినియోగదారులు, పరిశ్రమల విద్యుత్ అవసరాల నుంచి వేరు చేసి.. వేర్వేరు డిస్కమ్‌లకు అప్పగించడం ద్వారా విద్యుత్ సరఫరాను మరింత మెరుగ్గా నిర్వహించవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నిర్ణయం వల్ల రైతులకు విద్యుత్ కోతలు లేకుండా వారికి వచ్చే సమస్యలను పరిష్కారించే అవకాశం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విద్యుత్ రంగంలో ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద సంస్కరణల్లో ఈ నిర్ణయం ఒకటిగా నిలవనుంది.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరాల నివారణపై అవగాహన సదస్సు.

- జీవితం ఒక్కటే.. ఆదర్శవంతంగా జీవించాలి.
- అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దు.
- డిజిటల్ మని మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలి.
- తప్పులు చేసేవారిని సంస్కరించి నేరరహిత సమాజం నిర్మించాలి.
- తప్పుడు మార్గంలో నడిచే పిల్లలను తల్లిదండ్రులు హెచ్చరించాలి.
- రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి.
- మహిళలను గౌరించే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది.
- డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.
- కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.





క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మునగాల. మార్చి 11( గురునాథం జిల్లా బ్యూరో )

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మునగాల మండల పరిధి ఆకుపాముల గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు పాల్గొని నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చిక్కోవద్దని హెచ్చరించారు, డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు, ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సిన, తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తప్పులు చేసే వారిని సంస్కరించి నేరరాహిత సమాజాన్ని నిర్మూలించాలని అన్నారు. దీనికోసం పోలీసులతో భాగస్వామ్యమై డ్రగ్స్, గంజాయి కి సంభందించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు. చాలా మంది యువత చెడు అలవాట్లకు గురవుతున్నారు, పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి, తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి అన్నారు. ప్రేమ ఆకర్షణలకు లోనై పిల్లలు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అని తెలిపినారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి. తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. ఆకుపాముల గ్రామ సమీపంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గుర్తు చేశారు. గ్రామ ప్రజలు రహదారి వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. మహిళలను గౌరవించే, పూజించే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు, మహిళలను గౌరవించాలి అని కోరారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. షి టీమ్స్, పోలీస్ భరోసా టీం పని చేస్తున్నాయి అన్నారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ శివ శంకర్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇతర ఎస్సైలు రవీందర్, ఏడుకొండలు, కోదాడ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ రామాచారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, గ్రామ పౌరులు ఉన్నారు.

## పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం




క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ మార్చి 11

పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహిస్తూ అందజేసిన పరీక్షా సామాగ్రి కిట్టులను ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకట రెడ్డి వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, ఏఏపీసీ చైర్మన్ ఇంజమూరి శ్రావణి, రాపోలు నవీన్, అలక శ్రవణ్ రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులు శత శాతం ఫలితాలతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, తద్వారా పాఠశాలకు పట్టణానికి మంచి పేరు తేవాలని మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి కోరారు. ఎస్ ఎస్ సి సర్టిఫికెట్ తమ ఉజ్వల భవిష్యత్తుకు తొలి అడుగు లాంటిదని అది విజయవంతం చేయాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి అబిలసించారు. విద్యార్థులు పాఠశాలతో గల ఐదు సంవత్సరాల అనుబంధాన్ని పంచుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరని అలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు ఏం సైదులు, రషీద్ ఖాన్, జానకి రాములు, శౌరి ,వెంకటేశ్వరరావు, నరసింహారావు, మాధవి, నాగమణి, ఎన్ వి అఫ్రూన్, భానుమతి, బికోజి, వెంకటరెడ్డి, రామ్మూర్తి ,బాలు, జానయ్య, ఎం యాదగిరి, నగేష్, వినోద్, లాల్ సాబ్ ,సరస్వతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

క్రైం కౌంటర్ న్యూస్, మార్చి 11 ( గురునాథం జిల్లా బ్యూరో )

జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ 2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలుకు కీలకం కావడంతో, అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. జిల్లాలో జనాభా గణనఉ2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ఎంతో ఉపయోగపడతా యన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు. అనంతరం శిక్షణ నిర్వాహకులు, సీపీఓ కిషన్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం జనాభా గణాంక అధికారులు యువేందర్ బాబు, రవీంద్ర నాయక్ ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్ ఆర్డీవోలు వేణు మాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసు, మాస్టర్ ట్రైనర్ రమేష్, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.





# సూర్యాపేట జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా చెరుకు శ్రీనివాస్ నియామకం.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్. సైదా.




క్రైం కౌంటర్ న్యూస్, మార్చి 11 ( గురునాథం జిల్లా బ్యూరో)
సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం వినియోగదారుల సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోనైనది. సూర్యాపేట జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా చెరుకు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సైదా, ఉపాధ్యక్షులుగా మారబోయిన నరేష్ కుమార్, కోశాధికారిగా బూషిపల్లి కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పందిరి యల్లారెడ్డి, బయ్యారపు రవీందర్ లను ఎన్నుకుగా కమిటీ సభ్యులు అందరూ కలిసి గౌరవ అధ్యక్షులుగా కొల్లేటి రాములు సలహాదారులుగా దేవులపల్లి ప్రేమ్ సాగర్, ఆకునూరు పాండురంగారావు లను ఎన్నుకున్నారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ నివాసంలో జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ మాట్లాడుతూ, వినియోగదారుల సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని మండల స్థాయిలో వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడానికి, వినియోగదారుల సంఘాలలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి నూతన సంఘాల ఏర్పాటు మరియు వినియోగదారులకు నాణ్యమైన వస్తు సేవలందెలా నూతన కమిటీ పాటుపడుతుందన్నారు.

# అంగనవాడి కేంద్రం ను సందర్శించిన సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య

క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్ కోల




సూర్యపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రం చూకురు గ్రామంలోని ఒకటవ వార్డులోని అంగనవాడి సెంటర్ ను చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య సందర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వం ద్వారా వచ్చే పిల్లలకు పౌష్టికాఆహారాలను క్రమం తప్పకుండా, సరైన పద్ధతులలో అందించాలని సూచనలు చేశారు.

# ఏడు గ్రామాల ప్రజల అవస్థలు




- కనిపించని ప్రజా ప్రతినిధులు
- యమ ద్వారాన్ని తలపిస్తున్న రామాపురం రోడ్డు
- స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చర్య తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

క్రైమ్ కౌంటర్ న్యూస్ ( 11/ మార్చి) రామాపురం చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్ కోల కోదాడ పట్టణ నుంచి ఉత్తమ్ పద్మావతి నగర్, బాబు నగర్, రామాపురం, నరసింహపురం, రామనగర్, కొత్త కొండాపురం, పాత కొండాపురం, ఏడు గ్రామాల ప్రజలు రోడ్డు వ్యవస్థ సరిగ్గా లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు స్థానికంగా జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆరోజు ఈ ఏడు గ్రామాల ప్రజలకు డబల్ ఆ రోడ్డు వేపిస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేశారు స్థానికంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఎన్నికల్లో హామీ ఇచ్చారు, భౌగోళికంగా కాంగ్రెస్ కి మంచి ఓటింగ్ ఉన్న గ్రామాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కె మెజార్టీ వచ్చింది, అలాగే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గంలో బరిలో ఉన్నప్పుడు ప్రజలు మంచి మెజార్టీ ఇచ్చారు, కానీ అభివృద్ధి విషయానికి వస్తే ఎన్నికలు జరిగి 20 నెలలు గడుస్తున్నా , తెలంగాణ రాష్ట్ర లో డెవలప్ లేని ఏరియాలో కూడా రోడ్డు వేస్తున్నారు, కానీ కోదాడ పట్టణానికి దగ్గర్లో ఉన్న గ్రామాలకు రోడ్డు వెయ్యటలేదు, ఈ ఏడు గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు కలగానే మిగిలింది, దీనికి కారణం గ్రామాలలో రాజకీయ నాయకులు రెండు గ్రూపులుగా ఏర్పడి వారి మధ్య వర్గ పోరు పెట్టుకోవడమే గాని ప్రజల అవసరాల దుష్ట స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవటలేదు అని ప్రజలు వాపోతున్నారు, రాజకీయ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కాడ మంత్రి కాడ ఈ రోడ్డు సమస్యను గట్టిగా వినిపించట్లే అని ప్రజలు భావిస్తున్నారు, ఇప్పటికైనా ఈ ఏడు గ్రామాల రాజకీయ నాయకులు వారి మధ్య ఉన్న వర్గ పోరును పక్కకు పెట్టి ముకుముడిగా ఈ రోడ్డు సమస్యను స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు భావిస్తున్నారు, ఈ రోడ్డుకు విముక్తి కలిగించాలని ఈ ఏడు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు, మరి ఉత్తం పద్మావతి నగర్ బాబు నగర్ మధ్యలో రోడ్డు సగానికి కోతకు గురైంది ప్రజలు అరిచేతులో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం కొనసాగిస్తున్నారు, ఇప్పటికైనా తక్షణమే మరమ్మత్తులు చేపట్టి రమణ వ్యవస్థకు ప్రజల యోగషామాలకు భంగం కలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరుకుంటున్న స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత.

అనంతగిరి ఎస్సై నవీన్.




క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, అనంతగిరి. మార్చి 11 ( గురునాథం జిల్లా బ్యూరో )
పోలీసు శాఖ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అనంతగిరి ఎస్ఐ నవీన్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ ప్రజా భరోసా ఆధ్వర్యంలో ఈరోజు అనంతగిరి మహిళా సమభావన సంఘం కార్యాలయం నందు మహిళా భద్రత రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అనంతగిరి ఎస్సై మాట్లాడుతూ మహిళలు బాలల పట్ల చట్టాలు బలోపేతం చేయబడ్డాయని ఎవరైనా వేదింపులకు గురి చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీస్ శాఖ మహిళ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే పోలీసు వారు బాధితుల ఇండ్లకే వచ్చి ఫిర్యాదులు స్వీకరించి ఇంటి వద్ద నుండి కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలపై పరిమితికి మించి ఎక్కకూడదు అని డ్రైవర్ పక్కన కూర్చొని ప్రయాణించకూడదు అని మహిళలకు వివరించారు. ఇల్లు చక్కదిద్దినట్లుగానే సమాజాన్ని చక్కదిద్దే బాధ్యత మహిళలపై ఉన్నదని పిల్లలు చెడు దారిన వెళ్లకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు ఇంటి వద్ద నుండి డబ్బు సంపాదించవచ్చని సువర్ణ అవకాశం ఉందని సామాజిక మాధ్యమాల ద్వారా అపరిచితులు ఎవరైనా వ్యక్తిగత సమాచారం అడిగితే సమాచారాన్ని ఇవ్వకూడదు అని కోరారు. అపరిచితులకు మన గుర్తింపు వివరాలు బ్యాంకు వివరాలు ఇచ్చినట్లయితే సైబర్ మోసాలు చేస్తారని ఆర్థిక నష్టం కలిగిస్తారని సూచించారు. కావున మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం

క్రైమ్ కౌంటర్ న్యూస్ రామాపురం మార్చి 11 చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్ కోల





సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం, రామాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించడమైనది.

ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్జీ శివకుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "విద్యార్థులు మంచి కలలు కనండి కష్టపడండి , ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళితే భవిష్యత్తులో మంచి విజయాలు చేకూరుతాయని" తెలియజేశారు,

అదేవిధంగా ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వేమూరు సతీష్ హాజరై "విద్యార్థులు మంచి క్రమశిక్షణ, నిజాయితీ,నైతిక విలువలు కలిగి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రాయబారపు వెంకటరమణ ఉపాధ్యాయులు టివైఎల్ఎన్ స్వామి, ఇంజమూరి రామంజలిదేవి, చందా రాములు, సొంటి అరుంధతి, దేవరం వెంకట్ రెడ్డి, నందిగామ పరిమళమ్మ , కుక్కునూరి వెంకన్న, కదిర బ్రహ్మారెడ్డి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

గేదలను తీసుకురావడానికి కృష్ణా నదిలోకి దిగిన ఇద్దరు బాలురు గల్లంతయ్యారు.

క్రైం కౌంటర్ న్యూస్, చింతలపాలెం, చింత్రియాల. మార్చి 11 ( గురునాథం జిల్లా బ్యూరో)
గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు కృష్ణా నదిలోకి దిగగా, తిరిగి బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించారు.
ప్రస్తుతం గజ ఈతగాళ్లు కలిసి నదిలో బాలుర కోసం గాలింపు కొనసాగుతోంది.
రంజాన్ మాసం సందర్భంగా సెలవులు ఉండటంతో, ఈ ఇద్దరు బాలురు సమీర్, మరియు సద్దాం,ఆంధ్ర ప్రదేశ్లోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని ఉర్దూ మీడియం మదర్సా పాఠశాలలో చదువుతూ స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి రాకపోవడంతో అనుమానం వ్యక్తమైంది.
సమాచారం అందుకున్న పోలీసులు, గ్రామస్తులతో కలిసి కృష్ణా నదిలో గాలింపు చర్యలు చేపట్టగా నేడు ఇరువురి మృతదేహాలు లభ్యమయ్యాయి.
దీనితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



# పెంచికల్ దిన్న రోడ్డును డబుల్ రోడ్డు గా మార్చండి



క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ మార్చి 11
నేరేడుచర్ల నుండి పెంచికల్ దిన్న స్పెషల్ పంచాయతీ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని మంత్రి ఉత్తం పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్ సామాజిక కార్యకర్త సుంకర క్రాంతి కుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలోనే మంత్రి చొరవతో డబుల్ రోడ్డుగా శాంక్షన్ జరిగిన కొందరు అడ్డుపడడంతో తిరిగి సింగిల్ రోడ్డు గానే మారడంతో దాసారం నుండి నేరేడుచర్ల వరకు వచ్చే భారీ వాహనదారులకు, ఇతర వాహనాలకు, ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారిందని, ప్రజల అవసరాలను గుర్తించి డబుల్ రోడ్డు గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెంచికల్ దిన్న నుండి పత్తేపురం వరకు ఉన్న లింకు రోడ్డును పూర్తి చేసి రెండు గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా రోడ్డు నిర్మాణం చేపట్టాలని పెంచికల్ దిన్న లోని గత 50 సంవత్సరాలుగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ లేక గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదని స్టాఫ్ నర్స్ పోస్ట్ కల్పించి వెంటనే నియాకం జరపాలని, చుట్టుప్రక్కల గ్రామాలకు ఉపయోగపడేలా ఉన్న పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని నూతన భవన నిర్మాణాన్ని చేపట్టి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మంత్రికి విజ్ఞాపన పత్రం ఇచ్చినప్పటికీ నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఇప్పటికైనా మొదటి ప్రాధాన్యతతో సమస్యల పరిష్కారానికి మంత్రి చొరవ చూపాలని కోరారు.

# కందులవారి గూడెం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ మార్చి 11
నేరేడుచర్ల మండలం, కందుల వారి గూడెం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎమ్మార్వో, ఎంఈఓ, విద్యాశాఖ అధికారులుగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా మాత్రమే కాకుండా ఉన్నత సాయి ప్రజాప్రతినిధులుగా, రాజకీయ నాయకులుగా పలు రకాల బాధ్యతలను ఒక్కరోజు విధులు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందమల్ల వెంకన్న మాట్లాడుతూ ఒకరోజు విధులు నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు మీ పాత్రలను భవిష్యత్తులో వారి వారి జీవితంలో ఒక కలగానే ఉండిపోకుండా నిజంగా నెరవేర్చుకోవాలని, గొప్పగా ఎదగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పొన్నం రవికుమార్, మలిగిరెడ్డి అలివేలమ్మ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# హైదరాబాద్‌లో కమర్షియల్ గ్యాస్ కొరత..



కమర్షియల్ గ్యాస్ కొరత హైదరాబాద్‌లో హోటల్ రంగం కుప్పకూలిపోతోంది. నగరంలో గ్యాస్ లేక భారీగా హోటల్స్ మూతపడుతున్నాయి. ఈ క్రమంలోనే గత 2 రోజుల్లోనే హైదరాబాద్‌లో రూ.20 కోట్ల నష్టం వాటిల్లినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కేవలం హోటల్స్ మూతపడటమే కాకుండా ఎంతో మంది జీవనోపాధి దెబ్బతిని.. రోడ్డుపై పడతారనే తీవ్ర ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. దేశంలో కమర్షియల్ గ్యాస్ కొరత వేధిస్తోంది. మెట్రో నగరాల్లో చాలా వరకు హోటల్స్, రెస్టారెంట్లు మూతపడుతున్నాయి. వినియోగదారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేయలేక గ్యాస్ కంపెనీలు చేతులెత్తేస్తున్నాయి. హోటల్స్ మూతపడటంతో.. నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ కొరతతో మెనూల్లో కూడా మార్పులు వస్తున్నాయి. ఎక్కువ గ్యాస్ వినియోగం అయ్యే వంటకాల తయారీకి దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ నగరంలో ఇప్పటికే హోటల్స్ మూసివేస్తుండగా.. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరిన్ని రెస్టారెంట్లు మూతపడక తప్పదనే భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా చేస్తున్న దాడులు.. దానికి ప్రతిగా ఇరాన్ చేస్తున్న దాడులతో పశ్చిమాసియాలో తీవ్ర యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. అయితే దాని ప్రభావం మన దేశంపై.. మరీ ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలపై పడింది. గల్ఫ్ దేశాల నుంచి చమురు దిగుమతులు ఆగిపోవడంతో కమర్షియల్ గ్యాస్ కొరత నెలకొంది. ఇదే ఇప్పుడు హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థను.. మరీ ముఖ్యంగా హోటల్, రెస్టారెంట్ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేస్తోంది. గత 2 రోజుల్లోనే హైదరాబాద్‌లో సుమారు రూ.20 కోట్ల మేర బిజినెస్ నష్టం వచ్చినట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ గ్యాస్ కొరత కారణంగా కేవలం ఆర్థికంగా నష్టం చేకూర్చడమే కాకుండా.. హైదరాబాద్‌లో హోటల్స్ రంగంపై ఆధారపడి పనిచేస్తున్న వేల మంది ఉపాధిని దెబ్బతీస్తోంది. అదే సమయంలో నగర ప్రజల ఆహార అలవాట్లను కూడా అతలాకుతలం చేస్తోంది.



# భారత్‌కు వరల్డ్ కప్ అందించిన కోచ్‌ను పట్టేసిన శ్రీలంక..



టీ20 ప్రపంచకప్ 2026లో దారుణ ప్రదర్శన చేసిన శ్రీలంక క్రికెట్ జట్టు.. ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. కొన్ని నెలలుగా జట్టుకు హెడ్ కోచ్‌గా ఉన్న జయసూర్య వైదొలగడంతో కొత్త కోచ్‌ను ఎంపిక చేసింది. టీమిండియాకు వన్డే ప్రపంచకప్ 2011 అందిన గ్యారీ కిర్‌స్టన్‌ను.. హెడ్ కోచ్‌గా నియమించింది. వన్డే ప్రపంచకప్ 2027 వరకు అతడే ఈ పోస్టులో ఉండనున్నాడు. భారత్‌తో పాటు టీ20 ప్రపంచకప్ 2026కు సంయుక్త ఆతిథ్యం ఇచ్చిన శ్రీలంక.. దారుణ ప్రదర్శన చేసింది. సెమీస్ కూడా చేరకుండానే సూపర్-8 దశ నుంచే నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో ఆ జట్టు వచ్చే వన్డే ప్రపంచకప్ 2027పై ఫోకస్ చేసింది. ఇందులో భాగంగా టీమిండియాకు వన్డే ప్రపంచకప్ 2011 అందించిన దక్షిణాఫ్రికాకు చెందిన గ్యారీ కిర్‌స్టన్‌ను హెడ్ కోచ్‌గా నియమించింది. ఈ మేరకు సోమవారం అధికారికంగా ప్రకటన చేసింది.గత కొన్ని రోజులుగా శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జయసూర్య.. శ్రీలంక హెడ్ కోచ్‌గా పనిచేశాడు. అతడి కోచింగ్‌లో ద్వైపాక్షిక సిరీస్‌లలో శ్రీలంక సత్తాచాటినా.. ఐసీసీ టోర్నీలో మాత్రం విఫలమైంది. తాజాగా టీ20 ప్రపంచకప్ 2026లో సూపర్-8 నుంచే నిష్క్రమించింది. ఎన్నో అంచనాలతో ఈసారి ఆ జట్టు బరిలో నిలిచింది. కానీ ఆశించిన ఫలితాలు సాధించకపోవడంతో జయసూర్య.. కోచ్ పదవికి రాజీనామా చేశాడు. దీంతో కొత్త కోచ్ ఎంపిక అనివార్యమైంది. కోచింగ్‌లో సుదీర్ఘ అనుభవమున్నగ్యారీ కిర్‌స్టన్ ఏప్రిల్ నుంచి లంక కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. రెండేళ్ల పాటు అతడు ఈ బాధ్యతల్లో ఉండనున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 వరకు అతడే లంక హెడ్‌కోచ్‌గా ఉండనున్నాడు. దక్షిణాఫ్రికాకు చెందిన గ్యారీ కిర్‌స్టన్ ఆటగాడిగా సత్తాచాటిన తర్వాత కోచింగ్ ఫీల్డ్‌లోకి వచ్చాడు 2011లో భారత జట్టు వన్డే ప్రపంచకప్ గెలవడంలో అతడిది కీలకపాత్ర. ఆ తర్వాత ఐపీఎల్‌లోనూ హెడ్ కోచ్‌గా అతడు బాధ్యతలు చేపట్టాడు. గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్‌లో అడుగుపెట్టిన తొలి సీజన్‌లోనే విజేతగా నిలిచిందంటే.. అందుకు ప్రధాన కారణం గ్యారీ కిర్‌స్టన్. ఐపీఎల్‌లో కోచింగ్ తర్వాత గ్యారీ కిర్‌స్టన్.. పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్ అయ్యాడు. అయితే అతడు సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవడంలో పాక్ విఫలమైంది. దీంతో కొన్ని రోజులకే అతడు బాధ్యతల నుంచి వైదొలిగాడు. ఇక టీ20 ప్రపంచకప్ 2026లో నమీబియా జట్టుకు కన్సల్టెంట్‌గా పని చేశాడు. తాజాగా శ్రీలంక క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్ అయ్యాడు. గ్యారీ కిర్‌స్టన్.. సౌతాఫ్రికా తరఫున 101 టెస్టులు, 185 వన్డేలు ఆడాడు.

# ఫైనల్‌కి ముందు కుటుంబంలో విషాదం, దుఃఖాన్ని దిగమింగుకొని మరీ వరల్డ్‌కప్ ఆడిన ఇషాన్ కిషన్



టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌కు రెండు రోజుల ముందు కుటుంబంలో జరిగిన విషాదాన్ని అధిగమించి ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన చేశాడు. కారు ప్రమాదంలో అతని కజిన్, బావ మృతి చెందడంతో కుటుంబం తీవ్ర షాక్‌లోకి వెళ్లింది. ఈ కారణంగా కిషన్ తండ్రి ఫైనల్ చూడడానికి అహ్మదాబాద్‌కు రాలేకపోయాడు. అయినప్పటికీ జట్టుకోసం ఫైనల్ ఆడిన కిషన్ 25 బంతుల్లో 54 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. హాఫ్ సెంచరీ తర్వాత ఆకాశం వైపు బ్యాట్ చూపిస్తూ తన కుటుంబాన్ని గుర్తు చేసుకున్నాడు. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌లో భారత్ ఘన విజయం సాధించిన సందర్భంలో ఒక భావోద్వేగ ఘటన వెలుగులోకి వచ్చింది. వ్యక్తిగత జీవితంలో జరిగిన తీవ్ర విషాదాన్ని తట్టుకుని భారత ఆటగాడు ఇషాన్ కిషన్ జట్టుకోసం ఫైనల్ మ్యాచ్ ఆడాడు. ఫైనల్‌కు కేవలం రెండు రోజుల ముందు శుక్రవారం జరిగిన కారు ప్రమాదంలో కిషన్ కజిన్, అతని బావ మరణించారు. ఈ ఘటనతో కుటుంబం మొత్తం తీవ్ర షాక్‌కు గురైంది. ఈ విషాదం కారణంగా కిషన్ తండ్రి ప్రణవ్ పాండే అహ్మదాబాద్‌కు వెళ్లి ఫైనల్ మ్యాచ్ చూడలేకపోయాడు. ఫైనల్‌కు ముందు మీడియాతో మాట్లాడిన ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాడు. "అనర్థం జరిగింది. మేమంతా చాలా పెద్ద సమస్యలో ఉన్నాం" అని ప్రణవ్ పాండే తెలిపారు. కిషన్ కూడా కుటుంబాన్ని కలవాలని భావించినప్పటికీ టీ20 వరల్డ్ కప్ ఫైనల్ బాధ్యతల కారణంగా వెళ్లలేకపోయాడని ఆయన తెలిపారు. "మేమంతా షాక్‌లో ఉన్నాం. ఇషాన్ మా దగ్గరకు రావాలని అనుకున్నాడు. కానీ ఫైనల్ ఉండటంతో రాలేకపోయాడు. అతను చాలా బాధలో ఉన్నాడు" అని ప్రణవ్ పాండే చెప్పారు. ఈ ఘటన ప్రభావం కిషన్‌పై స్పష్టంగా కనిపించిందని కూడా రిపోర్ట్ పేర్కొంది. సాధారణంగా భారత జట్టు ప్రాక్టీస్ సెషన్‌లలో చాలా ఉత్సాహంగా కనిపించే కిషన్, ఈసారి మాత్రం నిశ్శబ్దంగా ఉన్నాడని సమాచారం. ప్రాక్టీస్ సమయంలో అతను సాధారణంగా చేసేంతసేపు బ్యాటింగ్ కూడా చేయలేదని తెలుస్తోంది. అతని పరిస్థితిని గమనించిన టీమిండియా ఆటగాళ్లు పలువురు అతని దగ్గరకు వెళ్లి భుజం మీద చేయి వేసి ధైర్యం చెప్పారు. అయితే ఈ వ్యక్తిగత విషాదం మధ్య కూడా కిషన్ ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో నెంబర్ 3 స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ కిషన్ అద్భుతంగా ఆడాడు. కేవలం 25 బంతుల్లో 54 పరుగులు చేసి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతని దూకుడు టీమిండియా భారీ స్కోర్ సాధించడంలో కీలక పాత్ర పోషించింది. హాఫ్ సెంచరీ పూర్తి చేసిన తర్వాత కిషన్ తన బ్యాట్‌ను ఆకాశం వైపు చూపించాడు. అది తన కుటుంబ సభ్యులను గుర్తు చేసుకుంటూ చేసిన భావోద్వేగ సంకేతంగా భావిస్తున్నారు. బ్యాటింగ్ మాత్రమే కాకుండా ఫీల్డింగ్‌లో కూడా అతను కీలక పాత్ర పోషించాడు. అవుట్‌ఫీల్డ్‌లో అద్భుతంగా క్యాచ్‌లు పట్టి న్యూజిలాండ్ బ్యాటర్లు రచిన్ రవీంద్ర, టిమ్ సైఫర్ట్‌లను అవుట్ చేశాడు. మొత్తం టోర్నమెంట్‌లో కిషన్ మంచి ఫామ్‌లో కనిపించాడు. తొమ్మిది ఇన్నింగ్స్‌లలో మొత్తం 317 పరుగులు చేసి టోర్నమెంట్‌లో నాలుగో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. వ్యక్తిగతంగా ఎంతటి బాధ ఉన్నా జట్టుకోసం తన బాధ్యతను నిర్వర్తించిన ఇషాన్ కిషన్ ప్రదర్శన అభిమానులను భావోద్వేగానికి గురిచేసింది.

# "బుమ్రాకు స్లో బాల్స్ నేర్పింది నేనే"..



యూఏఈ పేసర్ జహూర్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2019 ఐపీఎల్ సమయంలో ముంబై ఇండియన్స్ నెట్ బౌలర్‌గా ఉన్నప్పుడు తానే జస్ప్రీత్ బుమ్రాకు స్లో బాల్స్ టెక్నిక్ చెప్పానని అతను పేర్కొన్నాడు. ఒకే యాక్షన్, ఒకే గ్రిప్‌తో స్లో బాల్ ఎలా వేయాలో ప్రాక్టీస్ సమయంలో వివరించానని తెలిపాడు. అప్పుడు బుమ్రా కూడా తన దగ్గర నుంచి ఆ టెక్నిక్ తెలుసుకోవాలని అడిగాడని చెప్పాడు. టీమిండియాను టీ20 ఛాంపియన్‌గా నిలపడంలో జస్ప్రీత్ బుమ్రా కీలకపాత్ర పోషించాడు. ముఖ్యంగా అతని యార్కర్లు, స్లో బాల్స్ బ్యాటర్లకు పెద్ద సవాలుగా మారాయి. అయితే ఇప్పుడు ఆ స్లో డెలివరీల గురించి ఒక ఆసక్తికరమైన విషయం చర్చకు దారితీసింది. పాకిస్తాన్‌లో జన్మించి ప్రస్తుతం యూఏఈ తరఫున ఆడుతున్న పేసర్ జహూర్ ఖాన్ ఒక సంచలన వ్యాఖ్య చేశాడు. బుమ్రాకు స్లో బాల్స్ వేయడం తానే నేర్పానని అతను పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలతో కూడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో జహూర్ ఖాన్ మాట్లాడుతూ 2019లో జరిగిన ఐపీఎల్ సమయంలో ఈ సంఘటన జరిగిందని వివరించాడు. ఆ సమయంలో ముంబై ఇండియన్స్ జట్టుకు నెట్ బౌలర్‌గా పనిచేశానని అతను తెలిపాడు. ముఖ్యంగా యూఏఈలో జరిగిన మ్యాచ్‌ల సమయంలో బుమ్రాతో తనకు బౌలింగ్ టెక్నిక్‌పై చర్చ జరిగిందని పేర్కొన్నాడు. ముంబై ఇండియన్స్ జట్టు తనను నెట్ బౌలర్‌గా పిలిచిందని జహూర్ వెల్లడించాడు. ఆరు రోజుల క్వారంటైన్ తర్వాత ఏడో రోజు ప్రాక్టీస్‌కు వెళ్లానని తెలిపాడు. ఆ సమయంలో జట్టు మేనేజ్‌మెంట్‌లో ఉన్న జహీర్ ఖాన్, రాబిన్ సింగ్ తనను గుర్తుపట్టారని చెప్పాడు. ఎందుకంటే టీ10 లీగ్‌లో ఒక మెయిడెన్ ఓవర్ వేసిన విషయం వారికి తెలుసని తెలిపాడు. ప్రాక్టీస్ సమయంలో మొదటి బంతిని యార్కర్‌గా వేసి, తర్వాత ఐదు బంతులు స్లో డెలివరీలు వేశానని జహూర్ వివరించాడు. ఆ సమయంలో బుమ్రా, రోహిత్ శర్మ కూడా అక్కడే కూర్చున్నారని చెప్పాడు. తర్వాత బుమ్రాతో తనకు ప్రత్యేకంగా చర్చ జరిగిందని వెల్లడించాడు. "నేను అదే యాక్షన్, అదే గ్రిప్‌తో స్లో బాల్ వేయొచ్చని చెప్పాను. అప్పుడు బుమ్రా 'అది ఎలా సాధ్యం?' అని అడిగాడు. ప్రాక్టీస్‌లో చూపిస్తానని చెప్పాను" అని జహూర్ వివరించాడు. తర్వాతి ప్రాక్టీస్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు ముంబై ఇండియన్స్ బౌలింగ్ కోచ్ షేన్ బాండ్, హెడ్ కోచ్ మహేలా జయవర్ధనే కూడా తన బౌలింగ్‌ను గమనించారని తెలిపాడు. "నేను ఒక స్లో బౌన్సర్ వేశాను. అది బ్యాటర్‌ను మిస్ అయ్యింది. అప్పుడు షేన్ బాండ్ నా గ్రిప్ గురించి అడిగాడు. నేను ఆఫ్ కట్టర్స్ కాదని, అదే గ్రిప్‌తో వేస్తానని చెప్పాను" అని జహూర్ చెప్పాడు. ఆ తర్వాత రెండు మూడు స్లో బాల్స్ వేసి చూపించానని తెలిపాడు. ఆ సమయంలో జయవర్ధనే కూడా ఇది కొత్త టెక్నిక్ అని వ్యాఖ్యానించాడని జహూర్ పేర్కొన్నాడు. "బుమ్రా నన్ను పాజీ.. మీ గ్రిప్ ఎలా ఉందో చూపించండి అని అడిగాడు. నేను అదే గ్రిప్‌తో, అదే యాక్షన్‌తో ఎలా వేయాలో చూపించాను. అతను ప్రయత్నించి ఇది 'నెక్స్ట్ లెవల్' టెక్నిక్ అని అన్నాడు. నేను ఇప్పుడు యూఏఈ తరఫున ఆడుతున్నాను. అతను ప్రపంచ స్థాయి బౌలర్. కానీ అంత పెద్ద స్టార్ అయినప్పటికీ నా దగ్గర నుంచి నేర్చుకోవాలని అడగడం నాకు చాలా నచ్చింది" అని జహూర్ అన్నాడు.

# మాజీ క్రికెటర్‌పై గంభీర్ ఫైర్..



టీమిండియా టీ20 వరల్డ్ కప్ 2026 గెలిచిన తర్వాత అహ్మదాబాద్ హనుమాన్ ఆలయానికి ట్రోఫీ తీసుకెళ్లిన ఘటనపై మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ చేసిన వ్యాఖ్యలకు భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్రంగా స్పందించాడు. న్యూజిలాండ్‌పై ఫైనల్ గెలిచిన తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఐసీసీ చైర్మన్ జే షా కలిసి ఆలయాన్ని సందర్శించడంపై కీర్తి ఆజాద్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. అయితే ఈ వ్యాఖ్యలకు గంభీర్ కౌంటర్ ఇస్తూ రాజకీయంగా లేదా మతపరంగా చూడకూడదని పేర్కొన్నాడు. టీమిండియా టీ20 వరల్డ్‌కప్ 2026 టైటిల్ గెలిచిన తర్వాత అహ్మదాబాద్‌లోని హనుమాన్ టెంపుల్‌ని సందర్శించారు. ఈ ఘటనపై మాజీ భారత క్రికెటర్ కీర్తి ఆజాద్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్రంగా స్పందించాడు. న్యూజిలాండ్‌పై ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత భారత జట్టు ట్రోఫీతో కలిసి ఆలయాన్ని సందర్శించడంపై కీర్తి ఆజాద్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఐసీసీ చైర్మన్ జై షా, అలాగే గంభీర్ ఆలయాన్ని సందర్శించడం సరైంది కాదని ఆయన వ్యాఖ్యానించాడు. 1983 వరల్డ్ కప్ విజేత అయిన కీర్తి ఆజాద్ ఈ చర్యను వివక్షతగా అభివర్ణించాడు. ట్రోఫీని కేవలం ఒక ఆలయానికి మాత్రమే తీసుకెళ్లడం సరైంది కాదని, ఇతర మతాల ప్రార్థనా స్థలాలకు ఎందుకు తీసుకెళ్లలేదని ప్రశ్నించాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన గంభీర్, అలాంటి వ్యాఖ్యలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నాడు. "ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడం కూడా అనవసరమే. ఇది దేశం మొత్తానికి గొప్ప క్షణం. వరల్డ్ కప్ గెలవడం దేశానికి గర్వకారణం. అలాంటి సందర్భాల్లో మన విజయాన్ని సంబరంగా జరుపుకోవడం ముఖ్యమని నేను భావిస్తున్నాను. ఈ 15 మంది ఆటగాళ్లు సాధించిన విజయాన్ని ఇలాంటి వ్యాఖ్యలు తగ్గిస్తాయి. ఎవరికైనా ఏదైనా వ్యాఖ్య చేయడం సులభం. కానీ వాటిని మనం సీరియస్‌గా తీసుకోవడం సరైంది కాదు. అది ఆటగాళ్లకు న్యాయం చేయదు" అని గంభీర్ పేర్కొన్నాడు. "ఈ ఆటగాళ్లు ఎంత ఒత్తిడిలో ఆడారో ఊహించండి. దక్షిణాఫ్రికాపై ఒక మ్యాచ్ ఓడిపోయిన తర్వాత కూడా వాళ్లు ఎంత ఒత్తిడిని ఎదుర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో గెలిచిన తర్వాత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అనేది మీ సొంత జట్టును అవమానించడం లాంటిదే" అని గంభీర్ అన్నాడు. జట్టు తమ విజయాన్ని తమకు నచ్చిన విధంగా జరుపుకునే హక్కు ఉందని కూడా గంభీర్ స్పష్టం చేశాడు. ఆ వేడుకలను మతం లేదా రాజకీయాలతో కలపకూడదన్నాడు. ఈ వివాదంలో మరో మాజీ భారత క్రికెటర్ హర్భజన్ సింగ్ కూడా కీర్తి ఆజాద్ వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శించాడు. టీ20 వరల్డ్ కప్ విజయానంతరం ప్రారంభమైన ఈ వివాదం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.




# వారం రోజుల్లో శ్రీవిష్ణు జాతకం తారుమారు!



డిఫరెంట్ కథలతో సినిమాలు చేసే హీరోగా పేరున్న శ్రీవిష్ణుకు తాజాగా బాక్సాఫీస్ వద్ద బ్యాడ్‌లక్ ఎదురైంది. వారం వ్యవధిలో విడుదలైన 'విష్ణు విన్యాసం', 'మృత్యుంజయ్' చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాయి. ఫిబ్రవరి చివరి వారంలో విడుదలైన 'విష్ణు విన్యాసం' ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆ తర్వాత విడుదలైన 'మృత్యుంజయ్' సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేదు. వరుసగా రెండు సినిమాలు తక్కువ గ్యాప్‌లో విడుదల కావడం ఈ ఫలితానికి కారణమైందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. తెలుగు సినీ పరిశ్రమలో కంటెంట్ ఆధారిత కథలను ఎంచుకునే హీరోల్లో శ్రీవిష్ణు ఒకరు. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించిన శ్రీవిష్ణు, ఆ తర్వాత చిన్న చిన్న పాత్రలతో ఇండస్ట్రీలో గుర్తింపు సంపాదించారు. శ్రీవిష్ణు కెరీర్‌లో 'మెంటల్ మదిలో', 'బ్రోచేవారెవరురా', 'సామజవరగమన' వంటి సినిమాలు కీలక మలుపుగా నిలిచాయి. ముఖ్యంగా 'సామజవరగమన' చిత్రం భారీ విజయాన్ని అందుకుని ఆయనను కంటెంట్ స్టార్‌గా నిలబెట్టింది. కామెడీ, ఎమోషన్ మేళవించిన పాత్రల్లో సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఆయన ప్రత్యేకత. 'ఓం భీమ్ బుష్', 'సింగిల్' వంటి చిత్రాలతో కూడా శ్రీవిష్ణు మంచి విజయాలను అందుకున్నారు. గతేడాది విడుదలైన 'సింగిల్' సినిమా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుని ఆయన కెరీర్‌కు మంచి బూస్ట్ ఇచ్చింది. అలాగే 'నారీ నారీ నడుమ మురారి' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించి ఆ సినిమా విజయానికి కూడా తన వంతు సహకారం అందించారు. అయితే తాజాగా శ్రీవిష్ణు కెరీర్‌లో వరుసగా రెండు సినిమాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఆయన నటించిన ' విష్ణు విన్యాసం ', ' మృత్యుంజయ్ ' చిత్రాలు వారం వ్యవధిలోనే విడుదలయ్యాయి. ఫిబ్రవరి చివరి వారంలో విడుదలైన 'విష్ణు విన్యాసం' చిత్రంలో వాస్తు, లక్కీ నంబర్లను నమ్మే యువకుడిగా శ్రీవిష్ణు కనిపించారు. కామెడీతో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేసినప్పటికీ ఈ సినిమా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దాంతో ఈ చిత్రానికి ఆశించిన స్థాయిలో ఓపెనింగ్స్ కూడా రాలేదు. ఆ సినిమా ప్రభావం తగ్గకముందే మరో చిత్రం 'మృత్యుంజయ్' విడుదలైంది. ఈ సినిమాపై మేకర్స్ మంచి నమ్మకం పెట్టుకున్నారు. విడుదలకు ఒక రోజు ముందు మీడియాకు ప్రదర్శించినప్పుడు చాలామంది ప్రశంసించినప్పటికీ సాధారణ ప్రేక్షకుల నుంచి మాత్రం ఆశించిన స్పందన రాలేదు. కొందరు ప్రేక్షకులు ఈ సినిమా థియేటర్ కంటే ఓటీటీకి సరిపోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వీకెండ్‌లో కొంతమేర కలెక్షన్లు వచ్చినప్పటికీ ఆదివారం జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కారణంగా కలెక్షన్లు తీవ్రంగా డ్రాప్ అయ్యాయి. సోమవారం నుంచి కూడా పరిస్థితిలో ఏ మార్పు లేదు. దీంతో ఈ రెండు సినిమాలు శ్రీవిష్ణుకు బాక్సాఫీస్ వద్ద నిరాశనే మిగిల్చాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. వారం గ్యాప్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు విడుదల కావడం శ్రీవిష్ణుకు బ్యాడ్‌లక్‌గా మారిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒకే హీరోకు చెందిన రెండు సినిమాలు తక్కువ వ్యవధిలో విడుదలైతే ప్రేక్షకుల్లో గందరగోళం ఏర్పడే అవకాశం ఉంటుందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. నటుడిగా శ్రీవిష్ణు ఈ సినిమాల్లో తన పాత్రలకు న్యాయం చేసినప్పటికీ సరైన రిలీజ్ ప్లానింగ్ లేకపోవడం వల్ల ఫలితం ప్రభావితమైందని అంటున్నారు.

# మాస్ మహారాజ్‌తో మిల్కీ బ్యూటీ మరోసారి..



మాస్ మహారాజా రవితేజ హీరోగా దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి'పై ఆసక్తి పెరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో మరో కీలక పాత్ర కోసం మిల్కీ బ్యూటీ తమన్నా భాటియాను ఎంపిక చేసినట్లు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యాక్షన్, ఎమోషన్, భక్తి అంశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమా 2026లోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. టాలీవుడ్‌లో ప్రత్యేకమైన మాస్ స్టైల్‌తో ప్రేక్షకులను అలరించే హీరోల్లో మాస్ మహారాజా రవితేజ ఒకరు. దాదాపు రెండు దశాబ్దాలుగా తన ఎనర్జీ, కామెడీ టైమింగ్, యాక్షన్ స్టైల్‌తో అభిమానులను ఆకట్టుకుంటూ వస్తున్నారాయన. చాలాకాలంగా సరైన హిట్టు కోసం చూస్తున్న రవితేజ ఇటీవల సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' మూవీతో ఓ మోస్తరు హిట్టు కొట్టి కాస్త ఉపశమనం పొందారు. ఈ నేపథ్యంలోనే కొత్త కథలతో ముందుకు సాగుతున్న రవితేజ ప్రస్తుతం మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం రవితేజ హీరోగా దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది రవితేజ కెరీర్‌లో 77వ చిత్రం కావడం విశేషం. యాక్షన్, ఎమోషన్ కలగలిసిన ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. భక్తి, ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ ఎలిమెంట్స్ కలిసిన కథతో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు సమాచారం. ఈ సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఆ పోస్టర్‌లో రవితేజ అయ్యప్ప స్వామి భక్తుడి గెటప్‌లో కనిపిస్తూ చేతిలో ఇరుముడి పట్టుకుని కనిపించడం అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ లుక్ చూసిన అభిమానులు సినిమా కథపై మరింత ఆసక్తి చూపుతున్నారు. తండ్రి–కూతురు అనుబంధంతో పాటు భక్తి అంశాలు మేళవించిన కథగా ఈ చిత్రం రూపొందుతున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తన గత చిత్రాల్లో చూపించిన ఎమోషనల్ టచ్ ఈ సినిమాలో కూడా కనిపిస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా, ఈ సినిమాలో మరో కీలక పాత్ర కోసం ప్రముఖ హీరోయిన్ తమన్నా భాటియాను ఎంపిక చేసినట్లు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న తమన్నా మళ్లీ తెలుగులో ఒక ముఖ్యమైన పాత్రతో కనిపించబోతుందన్న వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. అయితే ఈ విషయంపై చిత్ర బృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే రవితేజ, తమన్నా కాంబినేషన్ మరోసారి తెరపై కనిపించనుండటం విశేషం. గతంలో రవితేజ, తమన్నా కలిసి 'బెంగాల్ టైగర్' మూవీలో నటించిన సంగతి తెలిసిందే. ఇక తమన్నా భాటియా విషయానికి వస్తే, 2005లో వచ్చిన 'శ్రీ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమె 2007లో వచ్చిన 'హ్యాపీ డేస్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ఆ తర్వాత 'రచ్చ', '100% లవ్', 'బద్రీనాథ్' 'బాహుబలి', 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' వంటి విజయవంతమైన చిత్రాలతో స్టార్ హీరోల సరసన నటించి టాప్ హీరోయిన్‌గా నిలిచారు. చాలాకాలం తర్వాత గతేడదాది 'ఓదెల 2'తో టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇచ్చారు. తన అందం, నటన, డ్యాన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె ఇప్పుడు సినిమాలతో పాటు ఓటీటీ ప్రాజెక్టులతో కూడా బిజీగా కొనసాగుతున్నారు. తాజాగా 'ఇరుముడి' సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారనే వార్తలు వినిపించడం అభిమానుల్లో మరింత ఆసక్తిని

# భాయ్ పుట్టినరోజున బిగ్ అప్‌డేట్..




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'AA22' పై తాజా అప్‌డేట్ సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. దీపికా పదుకొణే హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం అల్లు అర్జున్ పుట్టినరోజు అయిన ఏప్రిల్ 8న ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌ను అధికారికంగా ప్రకటించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్‌లో భారీ అంచనాలు రేకెత్తిస్తున్న ప్రాజెక్టుల్లో అల్లు అర్జున్ ఉ అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'ూూ22' సినిమా ఒకటి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో పాన్–ఇండియా స్థాయిలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఇది. ఇప్పటివరకు అధికారిక టైటిల్ ప్రకటించకపోయినా 'AA22' వర్కింగ్ టైటిల్‌తో చిత్రీకరణ జరుపుకుంటోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. దాదాపు రూ.700 నుంచి 800 కోట్ల మధ్య బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ సరసన దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తుండగా... మృణాల్ ఠాకూర్, రష్మిక మందానా, జాన్వీ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. సంగీతాన్ని యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందిస్తుండగా, హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. రెండు సమాంతర ప్రపంచాల నేపథ్యంలో సాగే సైన్స్ ఫిక్షన్ కథాంశంతో ఈ చిత్రం రూపొందుతోందని సమాచారం. అల్లు అర్జున్ ఇందులో ద్విపాత్రాభినయంతో కనిపించనున్నారని, రెండు విభిన్న పాత్రల్లో ఆయన లుక్స్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. సుమారు 70శాతానికి పైగా షూటింగ్ పూర్తయినట్లుగా సమాచారం. ఇటీవల తన తమ్ముడు అల్లు శిరీష్ వివాహ వేడుకల కారణంగా కొద్దిరోజులు విరామం తీసుకున్న అల్లు అర్జున్ త్వరలోనే మళ్లీ సెట్స్‌లో చేరనున్నారని టీమ్ చెబుతోంది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com